సీఎం సభను విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ముత్యాలుయాదవ్, రాధాకృష్ణముదిరాజ్

ఘట్‌కేసర్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో శనివారం నిర్వహించే సీఎం రేవంత్‌రెడ్డి సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ముత్యాలుయాదవ్, రాధాకృష్ణముదిరాజ్ అన్నారు. బంధన్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన మున్సిపల్ సమావేశంలో కాంగ్రెస్ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్లు మచ్చేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నాగరాజ్‌ముదిరాజ్, వాజిద్, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు సాయిచరణ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శివప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులుయాదవ్, నాయకులు చిత్తారి యాదవ్, రాంరెడ్డి, బాల్‌రెడ్డి, నర్సింగ్‌రావు, మాజీ సర్పంచ్ వెంకటేశ్‌ముదిరాజ్, మల్లేశ్‌యాదవ్, లోకేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కమిటీ ఎన్నిక




కాంపాటి జీవన్ ఇనుప సురేష్

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో ఆర్మూర్ రాజు ఆధ్వర్యంలో భారత అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు భారత అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ అధ్యక్షులుగా కాంపాటి జీవన్, కార్యదర్శిగా ఇనుప సురేష్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఇఫ్టూ జాతీయ కార్యదర్శి షేక్ షావలి మాట్లాడుతూ.. ప్రజల మనుగడ కోసం జరిపే పోరాటాలకు సంఘీభావంగా భారత అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆటపాటలతో చైతన్యపర్చాలని సూచించారు. కార్యక్రమంలో రాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో బీఆర్‌ఎస్‌కు షాక్

కాంగ్రెస్‌లో చేరుతున్న మేడ్చల్ జెడ్పీటీసీ దంపతులు శైలజవిజయానంద్‌రెడ్డి



మేడ్చల్: మేడ్చల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా బీఆర్ఎస్‌కు షాక్‌లు తగులుతున్నాయి. మేడ్చల్ మండల జెడ్పీటీసీ సభ్యులు శైలజవిజయానంద్‌రెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా, శ్రీరంగవరం సర్పంచ్‌గా పనిచేసిన విజయానంద్‌రెడ్డి తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి సభ గుండ్లపోచంపల్లిలో ఉండటంతో ఆయన సమక్షంలో శనివారం పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. విజయానంద్‌రెడ్డి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డిలకు నమ్మిన బంటు. గత ఎన్నికల్లో ఆయన కీలక నాయకుడిగా పనిచేశాడు. ఎన్నికలకు ముందు జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి పార్టీకి రాజీనామా చేయడంతో ఆయనపై అవిశ్వాసం పెట్టి జెడ్పీటీసీ సభ్యులు శైలజను జెడ్పీ చైర్‌పర్సన్ చేస్తామని చెప్పారు. పలుమార్లు పలు వేదికలపై శైలజను జెడ్పీ చైర్ పర్సన్‌గా ఎమ్మెల్యే మల్లారెడ్డి సంబోధించారు. ఆమె భర్త విజయానంద్‌రెడ్డి ఆ దిశలో రాజకీయాలు సైతం నడిపాడు. జెడ్పీటీసీలతో కలిసి కలెక్టర్‌కు అవిశ్వాసం నోటీసులు ఇవ్వడం, మిగిలిన ఇద్దరు జెడ్పీటీసీలతో క్యాంపు రాజకీయం చేయడం వంటి కార్యక్రమాలు చేశాడు. జెడ్పీ చైర్మన్ అవుతామని భావించిన నేతలు మూడు నెలల్లో బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడం చర్చనీయాంశంగా మారింది.

మరికొంతమంది నేతలు..

బీఆర్ఎస్ మేడ్చల్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రామస్వామి, మరో కీలక నేత ఆర్.రాఘవేందర్‌గౌడ్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు విజయ్ తదితరులు కాంగ్రెస్ చేరుతున్నట్లు సమాచారం.

విద్యార్థి దశ ఎంతో కీలకం

ఉప్పల్: విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని విశ్రాంత సైంటిస్టు డా.కేపీ సావంత్ కుమార్ అన్నారు. హబ్సిగూడ కిడ్జీ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా సావంత్ మాట్లాడుతూ చిన్న చిన్న కథల ద్వారా విద్యార్థులను ఆకట్టుకుంటూ చదువుపై శ్రద్ధ కలిగేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ అనూజ్ అరోర, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇస్తాం

కుత్బుల్లాపూర్: ఎలివేటెడ్ కారిడాక్ ప్రాజెక్ట్ భూమిపూజకు వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి మేడ్చల్ మెట్రో రైల్ సాధన సమితి ఆధర్యంలో వినతి పత్రం అందజేస్తామని ఓరుగంటి వెంకటేశ్వర్లుయాదవ్ ప్రకటనలో తెలిపారు. ఎలివేటెడ్ ప్రాజెక్టులో భాగంగా ఈ ప్రాంతానికి డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ మంజూరైతే మెట్రో రైల్ ఏర్పాటుకు మార్గం సుగుమం అవుతుందన్నారు. దీంతో ఎంతో కాలంగా నెలకొన్న ట్రాఫిక్ కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు. శనివారం ఉదయం కొంపల్లి బ్రిడ్జి నుంచి మేడ్చల్‌కు వెళ్లే మార్గంలో ఉన్న హోటల్ సత్య కిచెన్ పక్కనే ఉన్న గ్రౌండ్‌లో ఎలివేటెడ్ ప్రాజెక్ట్ భూమిపూజ జరుగనుందన్నారు. మెట్రో సాధన సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఎంకు వినతి పత్రం ఇచ్చే కార్యక్రమానికి రావాలని కోరారు.

కబ్జాదారుల బరితెగింపు



చింతల్: కబ్జాదారులు బరితెగిస్తున్నారు.. అభివృద్ధి పనులకు కేటాయించిన స్థలాలను సైతం వదలడం లేదు. జీడిమెట్ల డివిజన్ గాయత్రినగర్‌లో వ్యర్థ జలాలను శుద్ధి చేయడానికి ఏర్పాటు చేయనున్న ఎస్టీపీ ప్లాంట్‌కు జలమండలి స్థలం కేటాయించింది. ఈ నేపథ్యంలో ఓ వ్యక్తి సదరు స్థలంలో పక్కా గదిని నిర్మించి విద్యుత్ మీటర్‌ను సైతం బిగించాడు. శుక్రవారం సదరు స్థలాన్ని సందర్శించిన జలమండలి డీజీఎం రాజేష్ పక్కా నిర్మాణాన్ని చూసి అవాక్కయ్యారు. గదిని పరిశీలించగా విద్యుత్ మీటర్ ఉండటంతో వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో మీటర్‌ను తొలగించారు. అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి సదరు వ్యక్తిపై కేసు నమోదు చేయిస్తామని జలమండలి అధికారులు పేర్కొన్నారు.

అంతా శివమయం



శివనామస్మరణతో మార్మోగిన కీసరగుట్ట



కీసర: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రముఖ శైవక్షేత్రంగా పేరొందిన కీసరగుట్ట శుక్రవారం శివనామస్మరణతో మార్మోగింది. మహాశివరాత్రి పర్వదినం రోజు శివుడిని దర్శించుకుంటే అంతా మంచి జరుగుతుందన్న నమ్మకంతో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు కీసరగుట్టకు తరలివచ్చి శ్రీరామలింగేశ్వరుడిని దర్శించుకున్నారు. స్వామి దర్శనం అనంతరం భక్తులు ఐదంతస్తుల రాజగోపురానికి ఎదురుగా ఉన్న శివలింగాలకు పసుపు, కుంకుమ, పాలు, నూనె, నెయ్యితో అభిషేకాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో వేద పండితులు స్వామివారికి నందివాహన సేవ కన్నుల పండువగా నిర్వహించారు. రాత్రి 12 గంటల సమయంలో (లింగోద్భవ కాలంలో) శ్రీరామలింగేశ్వర స్వామికి సంతత ధారాభిషేకం నిర్వహించారు. సాయంత్రం వరకు దాదాపు లక్షకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు, డీసీపీ పద్మజా, ఏసీపీ నర్సింహారెడ్డి తదితర అధికారులు ఎప్పటికప్పుడు క్యూలైన్లలో పరిస్థితిని పర్యవేక్షిస్తూ భక్తులకు స్వామిదర్శనం త్వరగా అయ్యేవిధంగా చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, దేవాదాయశాఖ కమిషనర్ అనిల్‌కుమార్, పలువురు జడ్జీలు, ఉన్నతాధికారులు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.



స్వామిదర్శనం కోసం క్యూలైన్లలో..



స్వామిదర్శనం చేసుకునేందుకు గుట్టకు తరలివచ్చిన భక్తులు



శివలింగాలకు పూజలు చేస్తున్న భక్తులు



కీసరగుట్ట స్వామి సేవలో ఈటల రాజేందర్



స్వామిసేవలో దేవాదాయశాఖ కమిషనర్ అనిల్‌కుమార్ తదితరులు



కీసరగుట్టస్వామి సేవలో జిల్లా పరిషత్ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి తదితరులు



ఘట్‌కేసర్ లింగాల కుంటలో అభిషేకం చేస్తున్న భక్తులు



కీసరగుట్టపై సోలిస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో పాల పంపిణీ



కీసరగుట్టపై రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



చీర్యాలలోని శ్రీగంగా భ్రమరాంబికసమేత మల్లికార్జున స్వామి అభిషేకంలో రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్



భక్తులకు పాలు పంపిణీ చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కీసరగుట్ట శ్రీరామలింగేశ్వరుడి అభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు



కీసరగుట్టపై ఆర్యవైశ్య అన్నదాన సత్రం ఆధ్వర్యంలో ప్రయాణికులను తరలించే ఆటోను ప్రారంభిస్తున్న పోలీసులు



పోచారంలోని స్ఫటికలింగేశ్వర ఆలయంలో..



పూడూర్ శివాలయంలో భక్తుల పూజలు



మేడ్చల్ రామలింగేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ



లంకరణలో బ్రహ్మసూత్ర శివుడు



శామీర్‌పేట లక్ష్మాపూర్‌లో శివపార్వతుల కల్యాణం

మహిళా లోకాన్ని ప్రోత్సహించాలి

మహిళా దినోత్సవ వేడుకల్లో అడిషనల్ డీజీపీ అభిలాష

మేడ్చల్‌రూరల్: మహిళలు తమ కలలను సాకారం చేసుకునేందుకు అన్ని విధాలా ప్రోత్సహించాలని అడిషనల్ డీజీపీ అభిలాష అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయలోని పోలీస్ శిక్షణ కేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అడిషనల్ డీజీపీ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. చరిత్రలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహిళలందరూ కష్టపడి ఆ స్థాయిలో నిలిచారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రుల కోసం, సమాజం కోసం పనిచేయాలన్నారు. శిక్షణ కేంద్రంలో మొక్కలు నాటారు. పీటీసీ ప్రిన్సిపల్ మధుకర్ స్వామి, పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

వివక్షత లేనప్పుడే మహిళా సాధికారత

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని దళితభవన్‌లో భారత ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి పెర్క సునీత హాజరై మాట్లాడుతూ.. సమాజంలో మహిళలపై జరుగుతున్న హింసలు, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. సమాజంలో వివక్షత లేనప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. కార్యక్రమంలో షర్మిల, పుణ్యవతి, పద్మ, లలిత, మాధవి, ధనలక్ష్మీ, జ్యోతి, షేక్ షావలి తదితరులు పాల్గొన్నారు. అరుణోదయ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అడిషనల్ డీజీపీ అభిలాష

అన్ని రంగాల్లో దూసుకెళ్తున్న మహిళలు

ఘట్‌కేసర్: ఆధునిక యుగంలో మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారని లియో సంస్థ సీఈఓ దుర్గ పద్మలత అన్నారు. చౌదరిగూడ నల్లా నరసింహారెడ్డి కళాశాలలో శుక్రవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాశాల కార్యదర్శి సీవీ కృష్ణారెడ్డి ముఖ్యఅతిథి, కళాశాలలో పనిచేస్తున్న మహిళా అధ్యాపకులు, టాపర్స్ బాలికలను సత్కరించి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల మహిళా అధ్యాపకులు, హెచ్‌ఓడీలు, డీన్‌లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో..

ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌లో సీఐ సైదులు, ఎస్సైలు రాము, శ్రీకాంత్‌తో కలిసి మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కానిస్టేబుళ్లతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

అపర్ణ కెనోపీ తులసిలో..

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని అపర్ణ కెనోపీ తులసిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి, జీఎస్‌టీ శాఖ సూపరింటెండెంట్ శశిరేఖ పాల్గొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించడం సంతోషకరం అని ప్రసంగించారు. కార్యక్రమంలో నిర్వాహకులు శ్రావణి, అనురాధ శెట్టి, పుష్పలత, శృతి తదితరులు పాల్గొన్నారు.




జవహర్‌నగర్‌లో భారత ప్రగతిశీల మహిళ సంఘం ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు



అరుణోదయ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు